# పకడ్బందీగా ధాన్యం కొనుగోలు



జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** డిఎస్సికి ఎంపికైన అభ్యర్థుల సర్టిఫికెట్ విచారణ ప్రక్రియకు ఈ నెల 5వ తేదీ వరకు మాత్రమే అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. గురువారం ఐడిఓసి కార్యాలయం లో డిఎస్సి కి ఎంపికైన అభ్యర్థుల సర్టిఫికెట్స్ విచారణ ప్రక్రియ, వానాకాలం దాన్యం కొనుగోలుపై ఎస్పి కిరణ్ ఖరే తో కలసి విద్యా, పౌర సరఫరాలు, మార్కెటింగ్, తూనికలు కొలతలు, వ్యవసాయ, సహకార, డిఆర్డీఏ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో డిఎస్సికి 589 మంది ఎంపిక య్యారని వారిల్ 1:3 నిష్పత్తిలో సర్టిఫికెట్స్ విచారణ జరుగుతుందని ఇప్పటి వరకు 197 మంది అభ్యర్థులకు మాత్రమే వేరిఫికేషన్ జరిగిందని, 5వ తేదీ వరకు అనగా కేవలం రెండు రోజులు మాత్రమే అవకాశం ఉన్నందున వేరిఫికేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని డీఈఓ ను ఆదేశించారు. వేరిఫికేషన్ ప్రక్రియకు అదనపు సిబ్బందిని ఏర్పాటు చేయాలని సూచించారు. ఎంఈఓల ద్వారా విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని తెలిపారు. దాన్యం కొనుగోలు గురించి మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాల ప్రకారం దొడ్డు, సన్న రకం కొనుగోలు కు ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలో గత సంవత్సరం 51 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ జరిగిందని ఇప్పుడు ప్రభుత్వం ప్రకటించిన 500 బోనస్ వల్ల 2 లక్షల మెట్రిక్ టన్నుల వరకు ధాన్యం సేకరణ జరిగే అవకాశం ఉందని కొనుగోలు కేంద్రాలు గతం కంటే ఎక్కువగా ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వ్యవసాయ, పౌర సరఫరాల శాఖల అధికారులు సమావేశం నిర్వహించి సమగ్ర కార్యాచరణ తయారు చేయాలని సూచించారు. జిల్లాలో సాగైన వరి పంట వివరాల నివేదిక ప్రకారం, ప్రతి కొనుగోలు కేంద్రానికి ప్యాడి క్లీనర్లు, తూకపు యంత్రాలు, మాయిచ్చర్స్, టార్పా లిన్స్ అందుబాటులో ఉంచాలన్నారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బంది రాకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. గన్ని బ్యాగ్స్ సంచులు కొరత లేకుండా చూడాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఏ గ్రేడ్ రకానికి 2320 రూపాయలు, బి గ్రాడ్ రకానికి 2300 మద్దతు ధర పకటించినట్లు తెలిపారు. కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిఈఓ రాజేందర్, పౌరసరఫరాల అధికారి శ్రీనాథ్, మార్కెటింగ్ అధికారి కనుక శేఖర్, పౌర సరఫరాల సంస్థ డిఎం రాములు, వ్యవసాయ అధికారి విజయభాస్కర్, డిఆర్‌డి అవినాష్, సహకార అధికారి వాలియా నాయక్ తదితరులు పాల్గొన్నారు.


ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట




# మంత్రి కొండా సురేఖ సంచలన వ్యాఖ్యలు



**ప్రజాపక్షం/గజ్వేల్ :** రాష్ట్ర ప్రతిపక్ష నాయకుడిగా, గజ్వేల్ ఎమ్మెల్యేగా కొనసాగుతున్న కెసిఆర్ కనిపించకపోతుండగా, అధికారకాంక్షతో ఉన్న కేటీఆర్ ఆయనను అడ్డు తొలగించుకున్నాడేమో...? అన్న అనుమానం వస్తుందని మంత్రి కొండా సురేఖ సంచలన వ్యాఖ్యలు చేశారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ ప్రమాణ స్వీకార మహోత్సవానికి హాజరైన ఆమె తోటి మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్న ప్రభాకర్ సమక్షంలో ఈ వ్యాఖ్యలు చేశారు. అయితే గజ్వేల్ నియోజకవర్గంలో గత పది నెలలుగా కనిపించని కెసిఆర్ అసెంబ్లీలో సైతం అంతంత మాత్రం గానే పాల్గొన్నట్లు తెలిపారు. గజ్వేల్ ప్రాంతంలోని పేదలకు అందించాల్సిన కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులు కెసిఆర్ సమయం ఇవ్వని కారణంగానే ఇవ్వలేకపోతుండగా, గజ్వేల్ పోలీస్ స్టేషన్లో కేసిఆర్ కనిపించడం లేదని ఫిర్యాదు చేయాలని డిసిసి అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డికి సూచించారు.

## ఎస్ఆర్ యూనివర్సిటీలో

# స్వాగత వేడుకలు

**ప్రజాపక్షం/హసన్‌పర్తి:** హసన్‌పర్తి మండలం అనంతసాగర్‌లోని ఎస్ఆర్ యూనివర్సిటీలో గురువారం స్వాగతమ్ 2024, ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ఎస్ఆర్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ మాట్లాడుతూ.. క్రమశిక్షణను పాటి స్తూ ఈ వేడుకల్లో పాల్గొనాలన్నారు. యూనివర్సిటీ సాం స్కృతిక, క్రీడల కార్యక్రమాలు ఎన్నో జరుగుతున్నట్లు ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ, స్టార్టప్ టెక్నికల్ క్లబ్ ఆక్టివిస్ట్ అకాడమిక్ క్యాలెండర్‌లో పొందుపర్చినట్లు తెలిపారు. విద్యార్థులు వారి అభిరుచులను బట్టి ఆక్టివిటీస్‌లో పాల్గొనవచ్చన్నారు. వివిధ క్లబ్ ఆక్టివిటీస్‌లో పాల్గొని వివిధ మెళకువలను నేర్చుకోవాలని ప్రథమ సంవత్సర విద్యార్థులకు తెలిపారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ డాక్టర్ అర్చనారెడ్డి మాట్లాడుతూ.. ఎంతో సంతోషంతో వేడుకల్లో పాల్గొనాలని గుర్తుండే ఈవెంట్‌గా విద్యార్థులు పాల్గొనాలన్నారు. డాక్టర్ ఏవీవీ సుధాకర్ డీన్ మాట్లాడుతూ.. ప్రథమ సంవత్సర విద్యార్థులు ప్రాంగణంలో ఎలాంటి సమస్యలు రాకుండా, సంతోషంగా ఉండాలని, అందుకు ఇలాంటి కార్యక్రమాలు తోడ్పడనున్నాయన్నారు. ఈ వేడుకల్లో స్టూడెంట్ కౌన్సిల్ ప్రెసిడెంట్ శశి మాట్లాడుతూ.. ఈ వేడులకు సహకరించిన యజమాన్యం వీసీకి ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థులు యూనివర్సిటీ ప్రాంగణంలో ఆట పాటలతో, నృత్యాలతో, నూతన విద్యార్థులు, సీనియర్ల పరిచయ కార్యక్రమాలతో హడావిడి సంతరించుకుంది. చివరగా రెండు గంటల పాటు సాగిన డీజేతో విద్యార్థులు వారి ఆటపాటలతో నృత్యాలతో యూనివర్సిటీ ప్రాంగణం ఉర్రూతలూగింది. గాయకులు అనుదీప్‌దేవ్, అనన్య భాస్కర్ పాటల కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.





## రాజకీయ మెప్పుకోసమే

# అసత్య ఆరోపణలు

**ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి :**కాంగ్రెస్ పార్టీలో మైనంపల్లి హనుమంతరావుకు ఏం హోదా ఉందో చెప్పాలని, సీఎం రేవంత్ రెడ్డి మెప్పు కోసం రాజకీయ పలుకుబడి కోసం మాజీ మంత్రులు హరీష్ రావు, కేటీఆర్ ల పై అసత్య ఆరోపణలు చేస్తూ మైనంపల్లి హనుమంతరావు బెదిరింపు రాజకీయాలు చేస్తున్నాడని, కేటీఆర్, హరీష్ రావుల మీద మాట్లాడే అర్హత మైనంపల్లికి లేదని, ముందు మెదక్ సమస్యలు పరిష్కరించి అభివృద్ధి చేయాలని బెదిరింపు చిల్లర రాజకీయాలు మానుకోవాలని మెదక్ మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బట్టి జగపతిలు ఆరోపించారు. మెదక్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బట్టి జగపతి, కౌన్సిలర్ స్థానిక నాయకులతో కలసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మంత్రి కొండా సురేఖ మాజీ మంత్రి కేటీఆర్ పై చేసిన ఆరోపణలు బేషరతుగా వెనక్కి తీసుకోవాలని బిఆర్ఎస్ పార్టీ తరపున డిమాండ్ చేశారు. దుబ్బాక లో మైనంపల్లి హనుమంత్ రావు, మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు పై పెట్రోల్ పోసి తగలబెడతాం అనే వ్యాఖ్యలను పార్టీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నామన్నామని మండిపడ్డారు. చిల్లర రాజకీయాలు కోసం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను మంత్రి కొండా సురేఖ అనవసరంగా రాజకీయ పలుకుబడి కోసం బురద చల్లే ప్రయత్నం మానుకోవాలి అన్నారు. నిండు అసెంబ్లీ లో మాజీ మంత్రి సబిత ఇంద్రారెడ్డి మీద సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడితే ఎవరు స్పందించలేదని గుర్తు చేశారు. కేటీఆర్ ను అనవసరంగా ఈ విషయంలోకి లాగారని ఇది సరైన పద్ధతి కాదు అన్నారు. మాజీ మంత్రి హరీష్ రావు మల్లన సాగర్ ముంపు గ్రామాల ప్రజలను ఒప్పించి నిర్మాణం చేపట్టారని దానివలన రెండు పంటలు పండుతున్నాయన్నారు. సీఎం రేవంత్ రెడ్డి హైడ్రా బాధితులను క్షేత్రస్థాయిలో వెళ్లి పరిశీలిలిస్తే వారి బాధలేంటో తెలుస్తాయన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కౌన్సిలర్లు కృష్ణారెడ్డి, జయరాజ్,ఆర్ కె.శ్రీనివాస్, హవెలిఘనపూర్ మండల పార్టీ అధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ మాయ మల్లేశం నాయకులు ప్రభు రెడ్డి, సాయిలు, రాజు, మోహన్ రాథోడ్, కిరణ్, భువన్, చందు పాషా తదితరులు పాల్గొన్నారు.

# వయోవృద్ధుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక కృషి

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు




**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** వయోవృద్ధుల సంక్షేమానికి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. గురువారం ఐడీఓసీ ఆకార్యాలయంలో మహిళా, శిశు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ శర్మతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,



వయోవృద్ధుల అనుభవాలు, విజ్ఞానం యువతకు మార్గనిర్దేశకమని, వారిని గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. వయోవృద్ధుల సంక్షేమానికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని, వారికి అవసరమైన సహాయం అందించడంలో ఎలాంటి రాజీ ఉండదని ఆయన స్పష్టం చేశారు. నేటి సమాజంలో ఉన్నతులుగా ఎదిగిన తరువాత సంతానం తల్లిదండ్రుల ఆలనా, పాలనా విస్మరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వయోవృద్ధుల సంక్షేమం కోసం ప్రత్యేకంగా సంక్షేమ శాఖ పనిచేస్తుందని ఇబ్బందులకు గురయ్యే వయోవృద్ధులు తనకు కానీ సంక్షేమ అధికారికి కానీ పిర్యాదు చేయాలని లేదా టోల్ ఫ్రీ నంబర్ 14567 కు పిర్యాదు చేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ వయోవృద్ధులను గౌరవించడం మన బాధ్యతని అన్నారు. వయోవృద్ధుల అనుభవాలు నేటి తరాలకు స్ఫూర్తి దాయకమని అన్నారు. వయోవృద్ధుల అనుభవాలు నేటి తరాలకు అందించాలని అన్నారు. వయోవృద్ధుల సంక్షేమాన్ని విస్మరిస్తే చట్ట ప్రకారం తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇబ్బందులకు గురయ్యే వయోవృద్ధులు ఆర్డిఓకు కానీ టోల్ ఫ్రీ నంబర్‌కు కానీ పిర్యాదు చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా వయోవృద్ధులకు శుభాకాంక్షలు తెలిపారు. సంక్షేమ శాఖ ద్వారా అమృత వర్షిణి వయోవృద్ధుల ఆశ్రమానికి టివిని విరాళంగా అందచేశారు. అనంతరం వయోవృద్ధులను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, సంక్షేమ అధికారి చిన్నయ్య, డిపిఓ నారాయణరావు, అమృత వర్షిణి వయోవృద్ధుల ఆశ్రమ నిర్వాహకులు శ్యాం ప్రసాద్, వయోవృద్ధుల సంఘాలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐని కలిసిన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** బచ్చన్నపేట నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన ఎస్‌కే హమీద్‌ను బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల బాల్‌రెడ్డి గురువారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. వారు మాట్లాడుతూ ప్రజాపాలన ప్రభుత్వంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఎస్ఐని కోరారు.

## కొండా సురేఖ అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలి

### బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** రాష్ట్ర మంత్రి కొండా సురేఖ కేటీఆర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నామని వెంటనే మంత్రి వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని బి.ఆర్.ఎస్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి అన్నారు. గురువారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గండ్ర జ్యోతి మాట్లాడుతూ, ఉన్నతమైన మంత్రి పదవిలో ఉన్న కొండా సురేఖ కేటీఆర్ వల్లనే నాగచైతన్య సమంతలు విడిపోయారని చీప్ వాక్యాలు చేయడం సరైనది కాదని మండిపడ్డారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు కాని హామీలు ఇచ్చి విస్మరించిందని విమర్శించారు. రాష్ట్రంలో మంత్రులంతా ఏమి చేయాలో అర్థం కాక చిల్లర మల్లర రాజకీయాలు మాట్లాడుతున్నారని పేర్కొన్నారు. హైడ్రా పేరుతో కొత్త నాటకానికి తెర లేపారని అనేక సమస్యలను విస్మరించడం కోసమే



హైడ్రా పేరుతో డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఇలాంటి చీఫ్ ట్రిక్స్ మాట్లాడకూడదని ప్రజలకు సంక్షేమంపై దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. కేటీఆర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలు సభ్య సమాజం తలదించుకునే విధంగా ఉందని, ఈ వ్యాఖ్యలను కొండ సురేఖ విరమించుకోవాలని ఈ సందర్భంగా గండ్ర జ్యోతి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ ఎస్ వెంకట రాణి సిద్దు, మాజీ ఎంపీపీ కళ్లెపు రఘుపతిరావు, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కటకం జనార్ధన్, టీజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాడ హరీష్ రెడ్డి, కౌన్సిలర్లు నూనె రాజు, ముంజేపల్లి మురళి, బిఆర్ఎస్ నాయకుడు సింగరవేణి చిరంజీవి స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## దుర్గ మాత విగ్రహాలకు విరాళం అందజేత



**ప్రజాపక్షం/రాయపర్తి:** మండలంలోని తిర్మలాయపల్లి గ్రామంలో ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు ఎస్టీ సెల్ ఉపాధ్యక్షుడు సురేంద్ర రాథోడ్ నాయక్ ఆధ్వర్యంలో దుర్గామాత విగ్రహానికి 17వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం కొందూరు గ్రామంలో ఏర్పాటు చేసిన దుర్గామాత విగ్రహానికి 11 వేల రూపాయల విరాళం అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు వల్లాల సుధాకర్, ఇల్లంద మార్కెటింగ్ కమిటీ వైస్ చైర్మన్ ముద్రబోయిన వెంకన్న, గ్రామ యువకులు శోభన్, సందీప్, రమేష్, మరియు కొందూరు గ్రామ నాయకులు కమిటీ చైర్మన్లు సత్తయ్య రావు మాజీ సర్పంచ్, కర్ర సరిత రవీందర్ రెడ్డి, కొందూరు గ్రామ యువకులు పాల్గొన్నారు.

## యోగా సాధనతో సంపూర్ణ ఆరోగ్యం



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** యోగా సాధనతో ప్రతి ఒక్కరు సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటారని ప్రముఖ వైద్యులు ప్రధాన్ తెలిపారు. గురువారం ఉదయం జిల్లా కేంద్రంలోని టీబీజీకేఎస్ కార్యాలయంలో శ్రీ పరివార్ యోగ గురువు యాసోజు మాధవ చారి ఆధ్వర్యంలో 14 సంవత్సరాల లోపు బాల బాలికలకు వ్యక్తిత్వ, వికాస నైపుణ్యత పై జరుగుతున్న శిక్షణ తరగతులను పరిశీలించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రస్తుత జీవన విధానంలో ప్రతి ఒక్కరికి యోగా సాధన చాలా ముఖ్యమైనదిగా పరిగణంలోకి తీసుకోవాలన్నారు. యోగా శారీరక దృఢత్వాన్ని అందిస్తుందన్నారు. ఇది మీ మనస్సు మరియు శరీరానికి ప్రశాంతత, శాంతిని కలిగిస్తుందన్నారు. ఆందోళన, నిరాశ, నొప్పి వంటి రుగ్మతలకు సహాయపడుతుందన్నారు. మాధవచారి ఆధ్వర్యంలో శిక్షణ తరగతులను ఏర్పాటు చేయడం అభినందనీయమని కొనియాడారు. అనంతరం బాల బాలికలకు, రాగి జావా తో పాటు పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సాధకులు తాటి వెంకన్న, బొడ్డు వంశీకృష్ణ, సామంతుల శ్యామ్, ఎర్రం సతీష్ కుమార్, వేషాల రవీందర్, శేఖర్, మండల రాంబాబు, రాము, దిలీప్ రెడ్డి, తోపాటు బాల సాధకులు పాల్గొన్నారు.

## నవరాత్రి ఉత్సవాలు

**ప్రజాపక్షం/మల్హర్:** మండల కేంద్రమైన తాడిచెర్లలో విజయ దశమి పండగని పురస్కరించుకొని దేవి నవరాత్రి ఉత్సవాలు గురువారం సంతోష్ పూజారి చేతులమీదుగా ఘనంగా ప్రారంభం అయ్యాయి. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు పెద్దమ్మ తల్లి దేవాలయం నుండి గౌండ్లపల్లె వరకు అమ్మవారికి ఘనంగా ఊరేగించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దసరా వరకు జరిగే ఈ ఉత్సవాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొననున్నారు.

## నాట్య కిరణం అవార్డుకు అలకనంద ఎంపిక

**ప్రజాపక్షం/మల్హర్ :** స్వర మధురిమ కల్చరల్ అకాడమీ ఖమ్మం సినీ విభావరి ఆధ్వర్యంలో జరిగిన జాతీయ స్థాయి నృత్య ప్రదర్శనలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలంలోని ఆన్ సాన్ పల్లి గ్రామానికి చెందిన భరతనాట్య వర్ధమాన నృత్య కళాకారిణి కుమారి బానోత్ అలకనంద రాథోడ్ తన నృత్య ప్రదర్శనతో సినీ గాయకులను, కవులను ఆకట్టుకుని నాట్య కిరణం అవార్డుకి ఎంపిక అవ్వడం ఎంతో సంతోషకరమని గ్రామస్తులు, బంధుమిత్రులు తల్లీదండ్రులు హర్షం వ్యక్తం చేశా రు. ఎంపిక అయిన అవార్డుని ఇనెలా తేదీ 06 ఆదివారం సాయంత్రం ఖమ్మం రామదాసు కళా క్షేత్రంలో అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరు అవుతున్న తెలంగాణ మరి ఆంధ్రప్రదేశ్ ఇన్కమ్ టాక్స్ కమిషనర్ లావు డ్యా జీవన్ లాల్ చేతుల మీదు గా అందుకొనున్నారు.



## శైలపుత్రి అలంకారంలో భక్తులకు దర్శనం




**ప్రజాపక్షం/కాళేశ్వరం:** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరం ఆలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గురువారం మొదటి రోజు శుభానంద, సరస్వతి అమ్మవార్లు శైలిపుత్రి అలంకారంలో భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. వివిధ సుగంధ పరిమళ పుష్పాలతో అలంకరణలో ఆలయ అర్చకులు గణపతి పూజతో ప్రారంభించి అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ మారుతి, స్థానికులు, భక్తులు పాల్గొన్నారు.

## దేవీ నవరాత్రి ఉత్సవాల్లో ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/గణపురం:** దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గణపురం మండలం బుద్దారం గ్రామంలో ని శ్రీ పర్వతవర్ధిని రామలింగేశ్వర స్వామి వారి దేవాలయంలో ప్రతిష్టించిన దుర్గామాత దేవీ పూజలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుపద్మ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## డిఎస్‌సిలో తెలుగు పండిట్ జిల్లా మొదటి స్థానం సాధించిన బేబీ



**ప్రజాపక్షం/వెంకటాపూర్ :** ఇటీవల ప్రకటించిన డీఎస్సీ ఫలితాలలో వెంకటాపూర్ మండలం నర్సింగాపూర్ గ్రామపంచాయతీకి చెందిన పుప్పాల బేబి తెలుగు పండిట్‌గా ములుగు జిల్లాలో ప్రథమ స్థానం సాధించారు. ప్రాథమిక విద్యను నర్సింగాపూర్ ప్రాథమిక పాఠశాలలో, 6 నుండి 9 తరగతి వరకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లక్ష్మీ దేవి పేట, పదవ తరగతి కరీంనగర్, ఇంటర్మీడియట్, డిగ్రీ ప్రభుత్వ కళాశాల ములుగులో చదివారు. వివాహం తర్వాత ఎంఏ తెలుగు, బి.ఎడ్ మంథనిలో పూర్తి చేశారు. 2023లో జరిగిన గురుకుల రిక్రూట్మెంట్ పరీక్షలో పిజిటి తెలుగులో తొమ్మిదవ ర్యాంకు సాధించి ప్రస్తుతం సుల్తానాబాద్‌లో పిజి టిగా పనిచేస్తున్నారు. టిఎస్ టెట్లో 75 శాతంతో ఉత్తీర్ణత సాధించి అందరి మన్ననలు పొందారు. ఎలాంటి కోచింగ్ తీసుకోకుండా భర్త ప్రోత్సాహంతో ఇంటి వద్దనే ఉండి అన్ని పోటీ పరీక్షలలో అత్యుత్తమ ఫలితాలను సాధించిన బేబీని కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, విద్యాభిమానులు అభినందిస్తున్నారు.

## అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలి

**ప్రజాపక్షం/మహాదేవపూర్ :**అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని ఎస్సై పవన్ కుమార్ అన్నారు గురువారం మండలంలోని రాపెల్లి కోట గ్రామంలో కాళేశ్వరం ఎస్సై చక్రపాణి తో కలిసి కార్డన్ సెర్చ్ నిర్వహించారు.ఇంటింటా క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టి.ంటివద్ద ఉన్న వాహనాలను పరిశీలించి పత్రాలను తనిఖీ చేని నంబర్ ప్లేట్లు లేని వాహనాలను సీజ్చేసారు.అనంతరం గ్రామంలోని ప్రధాన కూడలి వద్ద గ్రామస్థులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. గ్రామంలో ఎలాంటి చట్ట వి రుద్ధ కార్యకలాపాలకు పాల్పడొద్దని,నిషేదిత పదార్థాలు గు డుంబా, గుట్కా, గంజాయి లాంటివి విక్రయించకూడదని సూచించారు.గ్రామంలో అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని అన్నారు.యువత చదువుపై దృష్టి సారించి ఉన్నతంగా ఎదగాలనిన,గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్నా పోలీసుల దృష్టికి తీసుకురావాలని అన్నారు. సివిల్ పోలీసులు కిషన్, తిరుపతి,అనంత్,చంద్రమోహన్,హోంగార్డు మ ట్టి బాపు, జిల్లా స్పెషల్‌పోలీసులుతెలంగాణరాష్ట్ర ప్రత్యేక పోలీసులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఆధ్వర్యంలో కెటిఆర్ దిష్టిబొమ్మ దగ్ధం



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి :** రాష్ట్ర దేవాదాయ, అటవి శాఖ మంత్రి కొండా సరేఖపై బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వాఖ్యల్ని ఖండిస్తూ మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో గురువారం జనగామలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కేటీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బడికె ఇందిర, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వంగాల కళ్యాణి మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకులు అధికారం కోల్పోయమనే అక్కస్సులో కాంగ్రెస్‌పై విమర్శలు చేస్తున్నారన్నారు. మహిళా మంత్రి కొండా సురేఖపై కేటీఆర్ విమర్శలు చేయడం ఎంత వరకు సరియైందని ప్రశ్నించారు. బిఆర్ఎస్ ఏనాడు మహిళల్ని గుర్తించలేదని, మంత్రి వర్గంలో మహిళలకు అవకాశం కల్పించలేదన్నారు. కాంగ్రెస్ మహిళలకు పెద్దపీట వేస్తుందని, మొదటి మంత్రివర్గంలోనే ఇద్దరికి అవకాశం కల్పించడం జరిగిందన్నారు. అందులో ఒకరు బిసి సామాజిక వర్గానికి చెందిన వారు కాగా మరోకరు ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన వారన్నారు. కాంగ్రెస్ చేపడుతున్న సంక్షేమ పథకాలు చూసి ఓర్వలోని కాంగ్రెస్ నాయకులు విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. బేషరతుగా కేటీఆర్ క్షమాపన చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు జక్కుల అనిత, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు చెంచారపు బుచ్చిరెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివరాజ్ యాదవ్, మేడ శ్రీనివాస్, వంగాల మల్లారెడ్డి, కరుణాకర్‌రెడ్డి, కౌన్సిలర్లు రాంచందర్, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు గంగం నర్సింహారెడ్డితో పాటు పలువురు పాల్గొన్నారు.

# పసరమండ్లకు దేవాదుల నీటిని విడుదల చేయాలని ఇఇకి వినతి



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి :** బొమ్మకూర్ రిజర్వాయర్ నుండి పసరమండ్ల గ్రామానికి నీటిని విడుదల చేయాలని దేవాదుల ఇఇని గ్రామ కాంగ్రెస్ నాయకులు కోరారు. డిసిసి జిల్లా అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి దేవాదుల ఎస్ఇతో పోన్‌లో మాట్లాడగా ఆయన ఆదేశాల మేరకు గురువారం ఈఈని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఈఈ మాట్లాడుతూ రెండు, మూడు రోజుల్లో పసరమండ్ల గ్రామానికి నీరు అందుతుందన్నారు. ఈఈకి వినతిపత్రం సమర్పించిన వారిలో జిల్లా కాంగ్రెస్ నాయకులు శివరాత్రి కుమార్, ఎండి సర్దార్, సూదగాని బిక్షపతి, దూడల తిరుపతి, బండి రాజు, కొడారి మల్లయ్య, కడాయి అంజనేయులు, రాగుల రాములు, గడ్డం ప్రభాకర్, కొడారి రాములు, గంగరబోయిన మల్లేశం మచ్చ సత్తయ్య పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం



**ప్రజాపక్షం/టేకుమట్ల:** టేకుమట్ల మండలం పెద్దంపల్లె గ్రామానికి చెందిన శాస్త్రల కొమురయ్య ఇటీవల మృతి చెందగా మృతుని కుటుంబాన్ని నేరెళ్ల రామకృష్ణ పరామర్శించి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకుని సంతాపం వ్యక్తం చే శారు. మృతుని కుటుంబానికి 25 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిట్యాల వసంత సారయ్య, ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు ఎలుకటి రాజయ్య, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు అరకొండ రాజయ్య, మార్కెట్ డైరెక్టర్ కనుమరుగుల సంపత్, ఏక శీను, మచ్చలు రవీందర్, శాస్త్రల కిరణ్, రాష్ట్రాల తిరుపతి రాజయ్య, సమ్మయ్య, దుర్గయ్య, సదయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దుర్గాదేవి శరన్నవరాత్రోత్సవాలు ప్రారంభం



**ప్రజాపక్షం/మహాదేవపూర్:** మండల కేంద్రంలోని టస్సర్ కాలనీలో శ్రీ గర్భగౌరీసంస్థాన్ సేవా సమితి ,ఆలయ పురోహితుడు బ్రహ్మశ్రీ శ్రీ మాడుగుల చంద్రశేఖర శర్మ ఆధ్వర్యంలో దుర్గాదేవీ శరన్నవరాత్రోత్సవాలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి.ఈ సందర్భంగా గ్రామపంచాయితీ కార్యాలయం ఆవరణలో అమ్మవారి విగ్రహానికి శాస్త్రోక్తంగా నిర్వహించిన పూజల్లో విగ్రహ దాత పెండ్యాల నర్సింహస్వామి పాల్గొన్నారు. అనంతరం అమ్మవారి విగ్రహాన్ని భాజా బజంత్రీలు మంగళ వాయిద్యాలతో ఉరేగింపుగా తేసుకెళ్లి ఆలయ ప్రాంగణంలోని మండపంలో ప్రతిష్టించారు. తొలి రోజు న గర్భరక్షాకరి, సంతాన ప్రదాయిని శ్రీ గర్భగౌరీ దేవి అలంకరణలో అమ్మవారి దర్శణం ఉంటుందని పురోహితులు మాడుగుల చంద్రశేఖర శర్మ తెలిపారు.శిథిలావస్థలో ఉండి నిర్మిణానికి నోచుకోకుండా ఉన్న శ్రీ గర్భగౌరీ అమ్మవారి ఆలయ జీర్ణోద్ధరణ చేయుటకైసంకల్పించిగత మూడు సంవత్సరాలుగా దసరా శరన్నవరాత్రోత్సవాలు నిర్వహిస్తున్నామని అన్నారు.భారత దేశంలో ప్రప్రథమంగా మన గ్రామంలో నిర్మితమౌతున్న ఆలయ అభివృద్ధికి మీ వంతుగా సహాయ సహాకారాలు అందించి అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని కోరారు.గర్భగౌరీ సంస్థాన్ సేవా సమితి సభ్యులు మోటం వెంకటేశ్వర్లు, మెరుగు నర్సింహస్వామి, కారెంగుల బాబురావు, మెరుగు లక్ష్మ ణ్,కాలనీవాసులు పాల్గొన్నారు.

# నిరుద్యోగులు మోసపోవద్దు



**ప్రజాపక్షం/ములుగు టౌన్:** ఉద్యోగాలు ఇప్పిస్తామని కొందరు వ్యక్తులు మోసాలకు పాల్పడుతున్నారని వారి మాయమాటలు నమ్మి మోసపోవద్దని ములుగు జిల్లా డిఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ కొంత మంది వ్యక్తులు అమాయకులైన నిరుద్యోగ యువతి, యువకులను వారి అమాయకత్వాన్ని ఆసరా చేసుకొని వారికి 9836330846 గల నంబర్ నుండి ఫోన్‌చేసి జిల్లా వైద్యారోగ్యశాఖ కార్యాలయంలో స్టాఫ్ నర్సులు, ఎంఎల్‌హెచ్‌పి ఉద్యోగాలు ఉన్నాయని నమ్మించి వారి వద్ద నుండి డబ్బులు వసూలు చేస్తున్నారని, నిరుద్యోగ యువతీ యువకులకు ఫోన్లు చేస్తూ వారిని మోసాలకు గురి చేస్తున్నారని, అటువంటి ఫోన్ కాల్స్‌కు మోసపోవద్దని డిఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య తెలిపారు. ఒక వేళ ఏదైనా పోస్టు ప్రభుత్వం నుండి అనుమతి పొందిన లేదా ప్రస్తుతం పని చేస్తున్న వారిలో పోస్ట్ ఖాళీ అయిన, నిబంధనల ప్రకారం డిస్ట్రిక్ట్ సెలక్షన్ కమిటీ, డిస్ట్రిక్ కలెక్టర్ అనుమతితో మాత్రమే నోటిఫికేషన్ ఇచ్చి ఆ పోస్టులను భర్తీ చేస్తామని తెలిపారు. నిరుద్యోగులు ఒక వేళ మోసానికి గురైనట్లు తెలిస్తే వాళ్లు ఆఫీసుకు దరఖాస్తు ఇస్తే వారిపై క్రిమినల్ చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# గ్రామీణ అభివృద్ధికి కిచెన్ గార్డెనింగ్ శిక్షణ కార్యక్రమం



**ప్రజాపక్షం/ కమలాపూర్:** కమలాపూర్ మండలంలోని గూడూరు గ్రామంలో గురువారం ఎస్సార్ యూనివర్సిటీ వ్యవసాయ కళాశాల విద్యార్థులు గ్రామీణ కృషి అనుభవ కార్యక్రమంలో భాగంగా కిచెన్ గార్డెన్ పై ట్రైనింగ్ ను డీన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ డాక్టర్ జి. భూపాల్ రాజ్, కో ఆర్డినేటర్ డాక్టర్ రాథోడ్ లాల్ సింగ్ మార్గదర్శకత్వంలో అవగాహన కల్పించారు. ఆహారమే దివ్య ఔషదం, ఆధునిక వ్యవసాయ పరిజ్ఞానం పేరుతో రంగంలోకి వచ్చిన అధిక దిగుబడి వంగడాలు, రసాయక ఎరువులు వాటితో పాటే వచ్చిన పురుగు మందులు, కలుపు నాశనులు, జన్యు మార్పిడి విత్తనాలు ఆహారాన్ని విషతుల్యంగా మార్చేశాయి. భూమిని నాశనం చేశాయి. ఇటీవల ఇండ్ల దగ్గర బహిరంగ స్థలాలోను ఇంటి పంటల సాగకు శ్రీకారం చుట్టాల్సిన అవసరం ఉందని, పోషకాహార లభ్యతను పెంచడంలో సామూహిక ఇంటి పంటల సాగు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈవో ప్రశాంత్, విద్యార్థులు, మహిళలు పాల్గొన్నారు.

# ఘనంగా మంత్రి సీతక్క పిఎ సతీష్ జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/ఏటూరునాగారం:** తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమశాఖ మంత్రి వ్యక్తిగత సహాయకుడు బండారి సతీష్ జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇర్సవడ్ల వెంకన్న, జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఎండి అయూబ్‌ఖాన్ అధ్యక్షతన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను ఏటూరునాగారం మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపి కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గుడ్ల దేవేందర్, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు ఎండి ఖలీల్ ఖాన్, జిల్లా అధికారి ప్రతినిధి ముక్కెర లాలయ్య, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వావిలాల నర్సింహారావు, కన్నాయిగూడెం మండలాధ్యక్షుడు అప్సర్ పాషా, మండల ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య, మాజీ జడ్పిటిసి ఎస్కె చందు, టౌన్ అధ్యక్షుడు ఎండి సులేమాల్, తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి మాజీ మంత్రి పరామర్శ



**ప్రజాపక్షం/రాయపర్తి:** మండలంలోని కొండూరు గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు, మాజీ సర్పంచ్ గుగులోత్ సోమ్లా నాయక్ కూతురు శివాని అనారోగ్యంతో మరణించగా గురువారం వారి పార్థివా దేహానికి రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు నివాళ్లు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి, మాజీ ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, మాజీ జెడ్పిటిసి రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మాజీ సర్పంచ్ కర్ర రవీందర్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు ఎండి నయీమ్, రాజబాబు, ఎండి.ఆశ్రఫ్ పాషా, తదితరులు పాల్గొన్నారు.

# రైతు ధర్నాను విజయవంతం చేయాలి




**ప్రజాపక్షం/దేవరుప్పుల:** నేటి రైతు ధర్నాను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండల పార్టి అధ్యక్షుడు తీగల దయాకర్ తెలిపారు. మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో దయాకర్ హాజరై మాట్లాడుతూ నేడు తొర్రూర్ పట్టణ కేంద్రంలో తలపెట్టిన రైతు ధర్నాను విజయవంతం చేయాలని, ఈ ధర్నాకు మాజీ మంత్రులు దయాకర్‌రావు, హరీష్‌రావులు హాజరవుతున్న సందర్భంగా రైతులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి, మాజీ మండల పార్టి అధ్యక్షుడు బస్వ మల్లేశం, మండల పార్టి ప్రధాన కార్యదర్శి చింత రవి, మాజీ ఎంపీపీ కొల్లూరి సోమయ్య, సీనియర్ నాయకులు ఆలకుంట్ల యాదగిరి,రంగయ్య, బిక్షపతి, నవీన్, నరేందర్, మదుకర్, తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** ఎల్ఆర్ఎస్ 2020లో ఇంటి స్థలాలు క్రమబద్ధీకరణకు దరఖాస్తు చేసిన దరఖాస్తులు ఆధారంగా క్షేత్రస్థాయిలో విచారణ చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. గురువారం ఐడిఓసి కార్యాలయపు సమావేశపు హాలులో ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులు విచారణ ప్రక్రియ నిర్వహణకు నియమించిన రెవెన్యూ, మున్సిపల్, గ్రామ పంచాయతి, ఇరిగేషన్ అధికారులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో 8310 మంది ఇంటి స్థలాలు క్రమబద్ధీకరణకు దరఖాస్తులు చేయగా 982 దరఖాస్తులు విచారణ పూర్తి అయిందని పెండింగ్ ఉన్న 7328 దరఖాస్తులు విచారణ ప్రక్రియ చేపట్టాలని ఆదేశించారు. దరఖాస్తులలో ఎవరైనా డాక్యుమెంట్లు పోర్టల్ లో అప్లోడ్ చేయనట్లయితే ప్రభుత్వం తిరిగి మరలా మొబైల్, మీ సేవా కేంద్రాల ద్వారా రిజిస్టర్ డాక్యుమెంట్స్ అప్లోడ్ చేయడానికి అవకాశం కల్పించినట్లు ఆయన తెలిపారు. ఇంటి స్థలాల క్రమబద్ధీకరణ దరఖాస్తులు విచారణ ప్రక్రియ నిర్వహణ కు రెవెన్యూ, మున్సిపల్, పంచాయతి రాజ్, ఇరిగేషన్ శాఖల ద్వారా 56 టీములు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. టీములు తక్షణమే గ్రామాలలో, మున్సిపాలిటీలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు విచారణ చేపట్టాలని ఆదేశించారు. విచారణకు వచ్చిన అధికారులకు ప్రజలు డాక్యూమెంట్లు అందచేయాలని అట్టి దరఖాస్తులను ఆన్లైన్లో అప్లోడ్ చేస్తారని ఆయన తెలిపారు. దరఖాస్తుదారులు సంబంధిత డాక్యుమెంట్లను అందుబాటులో ఉంచుకోవాలని, విచారణ ప్రక్రియ సజావుగా, సక్రమంగా నిష్పక్షపాతంగా పూర్తి చేయుటకు సహకరించాలని ఆయన సూచించారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిపిఓ నారాయణ రావు, మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర రావు, రెవెన్యూ, ఇరిగేషన్, మున్సిపల్, పంచాయతీ రాజ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేత



**ప్రజాపక్షం/దేవరుప్పుల:** మండలంలోని గొల్లపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీసోషల్ మీడియా కో ఆర్డినేటర్ కడారి అంజ్య నానమ్మ కడారి ఐలమ్మ ఇటీవల మృతిచెందగా విషయం తెలుసుకున్న పీఏసీఎస్ డైరక్టర్ పెద్ది కృష్ణమూర్తిగౌడ్ వారి ఇంటికి వెళ్లి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5వేల ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. వారి వెంట మాజీ ఎంపీటీసీ మహ్మాద్ జాకీర్ హుస్సేన్, గొల్లపల్ల గ్రామ కాంగ్రెస్పార్టీ అధ్యక్షుడు తీగ వెంకన్న, నాయకులు తీగల కృష్ణ, తీగల భాస్కర్, దయ్యాల వెంకటేష్, కోనేటి వెంకన్న, బురుగు మల్లయ్య,బట్ట అబ్బయ్య, కోనేటి సోమయ్య, జి సోమయ్య, అంజయ్య, వీరయ్య, తదితరులున్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన రేవూరి



**ప్రజాపక్షం/సంగెం:** మండలంలోని ఆశాలపల్లి గ్రామానికి చెందిన బొల్లెబోయిన ఉపేంద్ర, బొల్లెబోయిన కొమురయ్య, తీగరాజుపల్లి గ్రామానికి చెందిన ఉప్పునూతన శంకరాచారి వివిధ కారణాలతో మృతిచెందగా వారి చిత్రపటానికి పరకాల ఎమ్మెల్యే రేవూరి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ మండలాధ్యక్షుడు సొల్లేటి మాధవరెడ్డి, ఆశాలపల్లి మాజీ సర్పంచ్ కిషోర్ యాదవ్, గోపాల్, సోమిడి అంజన్రావుతో పాటుకాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# ఘనంగా బొనగాని యాదగిరి గౌడ్ జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొనగాని యాదిగిరి గౌడ్ జన్మదిన వేడుకలు హనుమకొండ లోని ఆయన నివాసంలో గౌడ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకులు మాట్లాడుతూ గౌడ కులస్తుల సంక్షేమమే తన ధ్యేయంగా నిరంతరం గౌడ జాతి అభ్యునతి కోసం పాటు పడుతున్న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వారసుడు తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొనగాని యాదగిరి గౌడ్ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి క్యాంప్ ఆఫీసులో బొనగాని యాదగిరి గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. బర్త్ డే కేక్ కట్ చేసి, పుష్పగుచ్చాలు అందించి,శాలువాలతో సత్కరించినారు. అనంతరం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. అనునిత్యం గౌడ కులస్తుల సమస్యల సాధన కోసం కృషి చేస్తూ, తాడిచెట్టు పైనుంచి పడి గాయాల పాలైన, మృతి చెందిన గీత కార్మికుల కుటుంబాలను ఆదుకుంటూ గౌడ కుటుంబాలలో వెలుగులు నింపుతున్న బొనగాని యాదగిరి గౌడ్ కలకాలం నిండా నూరేళ్లు వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తీగల భరత్ గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు నారగొని కుమారస్వామి గౌడ్, రాష్ట్ర సెక్రటరీ బయ్యాగోని కుమారస్వామి గౌడ్, పర్కాల సమ్మయ్య గౌడ్, భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు మాటూరి రవీందర్ గౌడ్, ఎరుకొండ పవన్ గౌడ్, చింత రమేష్ గౌడ్, హనుమకొండ జిల్లా అధ్యక్షులు నకరకంటి మోహన్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు నాగపూరి రాజయ్య గౌడ్, జిల్లా కార్యదర్శి దూలం రాజేందర్ గౌడ్, తీగల రాజ్ కుమార్ గౌడ్,జై గౌడ ఉద్యమం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు మార్క రవి గౌడ్, గ్రేటర్ వరంగల్ గోపా అధ్యక్షులు పులి శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు చిర్ర అశోక్ గౌడ్, కాజిపేట మండల అధ్యక్షులు నర్మెట వేణు గోపాల్ గౌడ్, హనుమకొండ జిల్లా జేఏసీ అధ్యక్షులు తాడిశెట్టి క్రాంతి కుమార్, శ్రీనగర్ కాలనీ వాస్తవ్యులు హంస రెడ్డి, బీసీ సంఘాల నాయకులు, గోపా నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# డిజిటల్ సర్వేకు సహకరించాలి:జెసి



**ప్రజాపక్షం/పాలకుర్తి:** డిజిటల్ కార్డును రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సందర్భంగా మండలంలోని రాఘవాపురం, చీమలబాయి తండా గ్రామాలను పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి డిజిటల్ సర్వేకు ప్రజలు సహకరించాలని జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్సింగ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని రాఘవాపురం, చీమలబాయి తండాలలో చేపడుతున్న డిజిటల సర్వేను జిల్లా అదనపు కలెక్టర్ పర్యవేక్షించారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్సింగ్ మాట్లాడుతూ రాఘవాపురంలో 182 కుటుంబాలకు 78 కుటుంబాలకు, చీమలబాయి తండాలో 158 కుటుంబాలకు 62 కుటుంబాలకు సర్వే చేసినట్లు తెలిపారు. మూడు రోజుల పాటు ఈ సర్వే చేపడుతున్నట్లు తెలిపారు. ఈ డిజిటల్ కార్డుతో బహుళ ప్రయోజనాలు ఉంటాయని కావున ప్రభుత్వం ఈ కార్డును జారీ చేస్తుందన్నారు. వారి వెంట స్టేషన్ఘనపూర్ ఆర్డీవో డీఎస్ వెంకన్న, డీఆర్డీవో పీడీ వసంత, తహశిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో రాములు, ఆర్ఐ రాకేష్, పంచాయితి కార్యదర్శులు యుగేందర్, చంద్రశేఖర్, ప్రియాంక, మహేందర్ ఉన్నారు.

# ఉద్యోగ విరమణ ఉపాధ్యాయుడికి పూర్వ విద్యార్థుల సన్మానం



**ప్రజాపక్షం/మల్హర్:**మొన్నటి వరకు తాడిచర్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానో పాధ్యాయుడిగా విధులు నిర్వహించి గత నెల 30న ఉద్యోగ విరమణ పొందిన మల్క భాస్కర్ రావు ను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. గురువారం తాడిచర్ల గ్రామం లోని హైస్కూల్ ఆవరణంలో ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 1998 సం. నుంచి 2002 సం.వరకు ఆయన వద్ద విద్యాబుద్ధులు నేర్చుకున్న పూర్వ విద్యార్థులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, విశ్రాంత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# భూపాలపల్లి అభివృద్ధికి అన్ని విధాల కృషి చేస్తా



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** భూపాలపల్లి మున్సిపాలిటీని అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు తెలిపారు. మంగళవారం భూపాలపల్లి పట్టణంలోని 15, 18, 20, 21, 22, 19 వార్డులైన కాకతీయ కాలనీ, ఎల్బీనగర్, శాంతి నగర్, హనుమాన్ నగర్, జంగేడు రోడ్డు, బానోత్ వీధి టి యు ఎఫ్ ఐ డి సి నిధులతో ఫేజ్ 4 కింద సుమారు రూ.1 కోటి 76 లక్షల వ్యయంతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు జెడ్పి సీఈఓ, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) విజయలక్ష్మి తో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు శంకుస్థాపనలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ, భూపాలపల్లి నియోజకవర్గ అభివృద్ధి కొరకు శక్తి వంచన లేకుండా పనిచేస్తున్నట్లు తెలిపారు. భూపాలపల్లి మున్సిపాలిటీ తో పాటు, నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే ఈ సందర్భంగా తెలిపారు. సదరు గుత్తేదారు పనులను నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ శంకుస్థాపన కార్యక్రమాలలో మున్సిపల్ చైర్ పర్సన్ ఎస్ వెంకటరాణి సిద్దు, కమిషనర్ రాజేశ్వర్, కాంగ్రెస్ జిల్లా నాయకులు బుర్ర కొమురయ్య, పిప్పాల రాజేందర్, పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్, క్యాథరాజు సాంబమూర్తి, స్థానిక కౌన్సిలర్లు ముంజాల రవీందర్, శిరూప అనిల్, దాట్ల శ్రీనివాస్, పలువురు అధికారులు, కాంగ్రెస్ నేతలు ఉన్నారు

# శరన్నవరాత్రులలో అమ్మవారి విగ్రహాల ఆవిష్కరణ



**ప్రజాపక్షం/నెక్కొండ:** గురువారం నుండి శరన్నవరాత్రులు ప్రారంభం అవుతున్న సందర్భంగా వరంగల్ జిల్లా నెక్కొండలో తహసిల్దార్ సెంటర్, హనుమాన్ టెంపుల్, పనికర పెద్దమ్మ గడ్డలో, పలు గ్రామాలలో అమ్మవారి విగ్రహాలను భక్తులు ఆవిష్కరించారు. ఈ శరన్నవరాత్రులలో అమ్మవారికి నిత్యం ఇరు సంధ్యలు నూతన వస్త్రలు ప్రసాదాలతో అమ్మవారిని పూజిస్తారు. 11 రోజులు ఈ కార్యక్రమాన్ని దృష్టిలో పెట్టుకొని యువకులు మహిళలు అమ్మవారి దీక్ష తీసుకున్నారు. గ్రామాలలో శరన్నవరాత్రి సందర్భంగా ప్రతిష్టించిన అమ్మవారిని భక్తులు దర్శించుకున్నారు

## బాధితులకు చెక్కుల అందజేత

**ప్రజాపక్షం/నిజాంపేట్:** నిజాంపేట మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో గురువారం రోజున యాడారం లక్ష్మికి 45000 చెక్కును, కేశావుల వంశీకి 9000 రూపాయల చెక్కును కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు లక్ష్మణ్ గౌడ్, చేతుల మీదుగా సీఎంఆర్ఎఫ్ చెక్కులను గురువారం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు సహకారంతో చెక్కులను మంజూరు చేయించడం జరిగిందని లబ్ధిదారుల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో రాములు, నారాయణ, స్వామి, అశోక్, ప్రసాద్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** మండలంలోని మనుపహాడ్ గ్రామానికి చెందిన మామిడ్ల ముత్తయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందడం జరిగింది. దీంతో గురువారం ముత్తయ్య కుమారుడు రామును తన 10వ తరగతి బ్యాచ్ చిన్ననాటి స్నేహితులు పరామర్శించి రూ.30వేల ఆర్థిక సహాయం అందించి మానవత్వం చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో చిన్ననాటి స్నేహితులు చింత రవి, మారెపెల్లి మురళి, మహ్మద్ ఖాజనసీరొద్దీన్, పులిపంపుల సురేష్, వేల్పుల ఎల్లేష్, జక్కి నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## గౌడ సంఘం అధ్యక్షుడిగా మాదాసు రవిగౌడ్

**ప్రజాపక్షం/గణపురం:** గణపురం గౌడ సంఘం అధ్యక్షునిగా మాదాసు రవిగౌడ్‌ను ఎన్నుకొన్నారు. గురువారం కేంద్రంలో గౌడ సంఘం సమావేశం జరిగింది. ఈ సమావేశంలో నూతన కమిటీని లాటరీ ద్వారా ఎన్నుకున్నారు, ఉపాధ్యక్షుడు మండల రవికుమార్,కార్యవర్గ సభ్యులు పల్లె రమేష్, పల్లె సదయ్య, పోశాల రాజయ్య, రావుల అశోక్, అరెల్లి కుమార్ గౌడ్, మొగిలిపాక శ్రీనివాసు, మాదాసు అర్జున్ గౌడ్ లను ఎన్నుకున్నారు. గత పది సంవత్సరాలుగా ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించకపోవడంతో ప్రతి సంవత్సరం సంఘ సభ్యులు లాటరీ ద్వారా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం పరిపాటిగా మారింది.

## మాపై చిన్న చూపెలా..?

### ఆలయ అధికారులకు స్థానిక భక్తుల సూటి ప్రశ్న

**ప్రజాపక్షం/కాళేశ్వరం:** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరంలోని అనుబంధ శుభానంద, సరస్వతిదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ అధికారులు ప్రకటిస్తుండగా, స్థానిక ప్రజలకు మాత్రం సమాచారం అందించడంలో ఆలయ అధికారులు విఫలమైయ్యారని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. స్థానిక భక్తుల మనోభావాలకు అనుగుణంగా శరన్నవరాత్రి ఉత్సవాలకు సంబంధించిన సమాచారం అందించాల్సిన ఆలయ అధికారులు ఇవేమి పట్టనట్లుగా వ్యవహరిస్తున్న తీరుపై స్థానికుల నుండి ఆరోపణలు వెల్లువెత్తాయి. శరన్నవరాత్రిఉత్సవాలప్రచారంలో భాగంగా ఆహ్వాన పత్రిక లు ముద్రించిన ఆలయ అధికారులు గ్రామంలో కేవలంకొంతమందికిమాత్రమే పత్రికలు అందించి మిగతా వారికి ఎలాంటి ఆహ్వాన సమాచారం లేకుండా ఉత్సవాలు జరపడంలో ఆంతర్యం ఏమిటని స్థానికుల్లో చర్చనీయాంశమైంది. దేవస్థానం ఆధ్వర్యంలో ఆహ్వాన పత్రికలు కొంత మందికే ఇవ్వాలనేది దేవాదాయ, ధర్మాదాయ శాఖ కమిషనర్ విధి విధానాలు ఏమైనా ఉంటే పత్రిక, మీడియా ముఖంగా తెలియచేయాలని ఆలయ అధికారులను స్థానిక భక్తులు కోరుతున్నారు.

## వ్యవసాయ మార్కెట్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దుతా



**ప్రజాపక్షం/గజ్వేల్:** గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా వంటేరు నరేందర్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. గురువారం మార్కెట్ కమిటీ ఆవరణలో నిర్వహించిన సభలో మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ సమక్షంలో అధ్యక్షుడుగా నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ గా సర్దార్ ఖాన్, పాలక మండలి సభ్యులుగా బెల్దే నర్సింలు గౌడ్, సముద్రాల హరినాథ్, మహమ్మద్ అబ్దుల్ వహీద్, బూరుగుపల్లి కరుణాకర్ రెడ్డి, బుడిగ యాదయ్య, శ్రీనివాస్ గౌడ్, నల్ల భాను ప్రియ, పాల రామా గౌడ్, చిలాసాగరం వెంకటస్వామి, వెల్దండ నరసింహారెడ్డి, ఉప్పల శ్రీనివాస్, మహంకాళి శ్రీనివాస్ గుప్త తదితరులు ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి మార్కెట్ కమిటీ చైర్మన్గా అవకాశం కల్పించిన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నర్సారెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ ను ఆదర్శంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. ముఖ్యంగా ఆరుగాలం కష్టించి పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించడమే తన ముందున్న ఏకైక లక్ష్యమని వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ సెక్రటరీ జాన్ వెస్లీ తదితరులు పాల్గొన్నారు.

## చీకటి రుగ్మతలను పారద్రోలే శక్తి విద్యకే ఉంది



**ప్రజాపక్షం / సదాశివపేటః** సదాశివపేట పట్టణంలోని శ్రీ పద్మ నాభ డిగ్రీ కళాశాల యొక్క ధ్వనిద సౌండ్ ఆఫ్ ఎంజాయి మెంట్ అనే కార్యక్రమం " N" గార్డెన్ లో అంగరంగ వైభవంగా నిర్వహించారని కళాశాల ప్రిన్సిపాల్ అనిల్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమానుద్దేశించి కళాశాల ప్రిన్సిపాల్ అనిల్ కుమార్ మాట్లాడుతూ పద్మనాభ డిగ్రీ కళాశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థిని విద్యార్థులు వినయ విదేయలతో కూడిన విద్యార్థులుగా ఉన్నత శిఖరాలను చేరుకొని సమజానికి ,తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాలో ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు ,స్పోర్స్ట ,గేమ్స్ సాంస్కృతిక కార్యమాల్లో పాల్గొన్న టువంటి విద్యార్థిని విద్యార్థులకు ప్రోత్సహక బహుమతులు అందజేయడం జరిగింది ప్రిన్సిపాల నాగరాజు తెలిపారు. కళాశాల డైరెక్టర్ అంబటి విశ్వనాథం మాట్లాడుతూ సమాజంలో ఉన్నటువంటి చీకటిని రుగ్మతలను పారద్రోలే శక్తి కేవలం విద్యకే ఉన్నదన్నారు. మీరందరూ కూడ సంపూర్ణ విద్యావంతులై సమాజంలో మంచి మార్పు తెచ్చే విదంగా ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అద్యాపకులు, ఆరవిందరావు, ప్రవీణ్, కుమార్, నర్సింలు, సౌజన్య ,సతీస్, కుమార్, సంగమేశ్వర్‌రెడ్డి, జంగం మహేష్ ,నర్సింలు విద్యార్తిని విద్యార్థులు పాల్గొన్నారు.

## రబీలో పంట మార్పిడీతో అధిక లాభం

**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్ః** రైతులు రబీ సీజన్‌లో పంట మార్పిడి చేసి అధిక లాభం పోందవచ్చని ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఎస్ శ్రీదేవి తెలిపారు. ఏరువాక కేంద్రం మరియు వ్యవసాయ పరిశోధన కేంద్రం తోర్నాల వారి ఆధ్వర్యంలో గురువారం సిద్దిపేట అర్బన్ మండలం బక్రిచెప్యాల గ్రామ రైతు వేదికలో యాసంగి అనుకూల ఆరుతడిపంటలసాగు, యాజమాన్య పద్దతులపై అర్బన్ మండల రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త డాక్టర్ శ్రీదేవి మాట్లాడుతూ రైతులు రబీ సీజన్‌లో వరికి బదులుగా పొద్దుతిరుగుడు, మొక్కజొన్న, జొన్న, పెసర, మినుము, కూరగాయల వంటి పంటలు సాగు చేయడం లాభదాయకమని తెలిపారు. రబీలో సెప్టెంబర్ 15 నుండి ఆక్టోబర్ 15 వరకు పెసర, మినుము, కంది, ఆముదం పంటలను,అక్టోబర్ 15 నుండి నవంబర్ 15వరకు వేరుశనగ, శనగ, మొక్కజోన్న, తీపిమొక్కజోన్న, రాగులు, ఆవాలు, కుసుమ పంటలను, పొద్దుతిరుగుడు నవంబర్ నుండి డిసంబర్ వరకు,జోన్న డిసంబర్ చివరి వరకు విత్తవచ్చని తెలిపారు. రైతులకు వివిధ పంటల్లో ఉన్న సమస్యలు వాటి నివారణ గురించి ఏరువాక కేంద్రం కో ఆర్డినేటర్ విజయ్ వివరించారు.

అలాగే పంటమార్పిడిలో బాగంగా వరికి ప్రత్నాయంగా లాభసాటి పంటల గూర్చి డాక్టర్ పల్లవి అవగాహన కల్పించారు. అంతకు ముందు అర్బన్ మండలంలోని గ్రామాలలో వరి, పత్తి, కంది పంటలను మండల వ్యవసాయ అధికారి శ్రీనాథ్‌తో కలిసి పరిశీలించారు. పంటల పరిస్థితిని పరిశీలించి తెగుళ్ల నివారణకు రైతులకు సలహాలు,సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు ఉమారాణి,రమాదేవి,ఎడిఎ పద్మ,మండల వ్యవసాయ అధికారి శ్రీనాథ్, ఎఇఒలు మీరాబాయి,రాజేశ్,శ్రీకాంత్‌రెడ్డి, శ్రీనివాస్, పవన్, సంధ్య తదితరులు పాల్గోన్నారు.

## కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తున్న మోడీ సర్కార్

**ప్రజాపక్షం/కొమురవెల్లిః** సంక్షేమ పథకాలను విస్మరిస్తూ కార్పొరేట్ శక్తులకు పెట్టబడిదారులకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఊడిగం చేస్తుందని సిపిఎం పార్టీ సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి విమర్శించారు.సిద్దిపేట జిల్లా కొమురవెల్లి గ్రామంలో సిపిఎం శాఖ మహాసభ నిర్వహించి, సిపిఎం పార్టీ జెండాను ఆవిష్కరించారు.సిపిఎం శాఖ మహాసభకు సార్ల యాదయ్య, అరుట్ల దయానంద్‌లు అధ్యక్షత వహించారు. వారు మాట్లాడుతూ సిసి బ్యాంకులో ఉన్న నల్లధనాన్ని బయటకు తెచ్చి జన్‌దన్ ఖాతాలో 15లక్షలు వేస్తామన్న హామీ ఏమైందన్నారు. ధరలు విపరీతంగా పెరుగుతున్న అరికట్టడంలో కేం ద్రం విఫలం అయిందని, ఉండడానికి ఇల్లు, పనులు లేక అద్దె ఇంట్లో ఉంటూ అనేక అవమానాలు పేద ప్రజలు భరిస్తున్నారన్నారు.ప్రతి పౌరుడికి తినడానికి తిండి, కట్టుకోవడానికి బట్ట,ఉండడానికి ఇల్లు కల్పించాలన్నారు.భారత రాజ్యాంగం స్ఫూర్తినిపాలక ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. దేశంలో బిజెపి ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలు అవలంబిస్తూ నిరుద్యోగ సమస్యలను పెంచి పోషిస్తుందన్నారు.రైతాంగానికి గిట్టుబాటు ధరలు కల్పించకుండా రైతులను మోసం చేస్తుందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభంలో ప్రజలకు ఉపయోగపడే పనులు చేస్తున్నప్పటికి రైతులకు రెండు లక్షల రుణాలు మాఫీ చేయడం పూర్తి స్థాయిలో జరగలేదని, రైతులకు రైతు బంధు డబ్బులు ఇప్పటి వరకు వేయలేదని, వెంటనే పూర్తి స్థాయిలో రుణా మాఫీ చేసి రైతులకు రైతు బంధు వేయాలన్నారు.బీఆర్ఎస్ పార్టీలో నుంచి మేకల కృపాకర్ సిపిఎం పార్టీలోకి చేరారు. మేకల కృపాకర్‌కు మల్లారెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## క్రిమిసంహారక మందు సేవించి వివాహిత మృతి

**ప్రజాపక్షం/బెజ్జంకి:** కడుపునొప్పి భాధ భరించలేక క్రిమి సంహారక మందు సేవించి వివాహిత మృతి చెందిన ఘటన మండల పరిధిలోని గుగ్గిళ్ళ గ్రామంలో గురువారం చోటు చేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల మేరకు బానాల కనుకవ్వ (38) గైనిక్‌కు సంబంధించి గత మూడు సంవత్సరాల క్రితం శాస్త్ర చికిత్స చేయించుకుంది.అప్పటి నుండి తరచు కడుపునొప్పి రావడంతో మనస్తాపానికి గురై ఇంట్లో రాత్రి క్రిమి సంహరక మందు సేవించింగా గమనించిన కుటుంబ సభ్యులు 108 వాహనంలో కరీంనగర్‌లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందించి.మృతురాలి భర్త బానాల సంపత్ ఇచ్చిన పిర్యాధు చేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కృష్ణారెడ్డి తెలిపారు.

## సైనిక కుటుంబాలకు సన్మానం



**ప్రజాపక్షం/కొమురవెల్లిః** సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండలం గౌరాయిపల్లి గ్రామంలోని ఆర్మీ కుటుంబాలను సిద్దిపేట జిల్లా బీజేపీ ఎక్స్ ఆర్మీ సెల్ తరపున, ఆర్మీ సెల్ కన్వీనర్ రిటైర్డ్ ఆర్మీ నీల చంద్రం, జనగామ అసెంబ్లీ బిజెపి కన్వీనర్ లక్ష్మారెడ్డి సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యక్తిగత ఆకాంక్షలను పక్కనపెట్టి దేశ సరిహద్దు భద్రత పై వెళ్లిన సైనిక కుటుంబాలను ఈ సమాజం గుర్తించి గౌరవించుకోవాల్సిన అవసరం ఉందన్నారు.గ్రామ ఆరోగ్య విభాగంలో ఆశ వర్కర్‌గా పని చేస్తున్న ప్రమీల ఇద్దరి కుమారులలో చిన్న కుమారుడు మనోహర్‌రెడ్డిని ఆర్మీకి పంపి, పెద్దకుమారుడిని పై చదువులకు ఆస్ట్రేలియాకు పంపారని, మనోహర్‌రెడ్డి చిన్నతనంలోనే తండ్రిని కోల్పోయినప్పటికి మనోధైర్యాన్ని కోల్పోకుండా దృఢ సంకల్పంతో తాను ఎంచుకున్న లక్ష్యాన్ని చేరుకున్నాడని అన్నారు.మనోహర్‌రెడ్డి కుటుంబాన్ని ఆదర్శంగా తీసుకొని యువత చెడు అలవాట్లకు పోకుండా మంచి మార్గంలో నడిచి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్, బిజెపి బూత్ అధ్యక్షులు చల్ల రామ్‌రెడ్డి, మండల బీజేపీ యూత్ ప్రెసిడింట్ కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## రేగోడులో వాహనాల తనిఖీ



**ప్రజాపక్షం/రేగోడ్ :** జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం రేగోడు మండలం లోని పోచారం ప్రధాన రహదారి పైవాహనాల తనిఖీ నిర్వహించామని అన్నారు విద్యార్థులకు వాహనాలు నడిపితే వారి తల్లిదండ్రుల పై చర్య తీసుకుంటామని అన్నారు మద్యం సేవించి వాహనాలు నడిపితే వారిపై కఠన చర్య తీసుకుంటామని అన్నారు.

## డిజిటల్ కార్డుల సర్వే

**ప్రజాపక్షం/నర్సాపూర్:** నర్సాపూర్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన, కుటుంబ డిజిటల్ కార్డుల సర్వే పనితీరును మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ జి.వెంకటేశ్వర్లు క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. కుటుంబ డిజిటల్ కార్డుల సర్వే ప్రక్రియలో భాగంగా, నర్సాపూర్ మున్సిపల్ పరిధిలోని ఎనిమిదో వార్డు, మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామాని పైలెట్ ప్రాజెక్టు గా ఎంపిక చేసి అధికారులు గురువారం, కుటుంబ సర్వే నిర్వహించారు. నర్సాపూర్ మున్సిపల్ పరిధిలోని ఎనిమిదో వార్డులో అధికారుల సర్వేను జిల్లా అదనపు కలెక్టర్ జి.వెంకటేశ్వర్లు క్షేత్రస్థాయిలో సందర్శించి పరిశీలించి, అధికారులకు ఇచ్చారు. తహసిల్దార్ శ్రీనివాస్, డిప్యూటీ తాసిల్దార్ ఆదర్శ్, మున్సిపల్ మేనేజర్ మధుసూదన్ ఉన్నారు.

# సర్వత్రా వెల్లివిరిసిన ఆధ్యాత్మిక శోభ



**ప్రజాపక్షం/పాపన్నపేట:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ ఏడుపాయల వనదుర్గ మాత సన్నిధిలో గురువారం దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా అమ్మవారికి దేవదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ ఆలయ ఈవో చంద్రశేఖర్ పట్టు వస్త్రలు సమర్పించగా, రంగంపేట పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతీ స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించి శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభించారు. పల్లకి సేవలో ఉత్సవ విగ్రహాన్ని గోకుల్ షెడ్ వరకు భాజా భజంత్రాల మధ్య ఊరేగింపుగా తీసుకెళ్లి అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్టాపించారు. ఆలయం నుండి మంజీరా నది ప్రవహించడంతో నది వరకు మాదానంద సరసతి స్వామి పూజారులతో కలిసి వెళ్లి గంగా హారతి ఇచ్చారు. అనంతరం దేవి శరన్నవరాత్రుల సందర్భంగా ఉత్సవ పండితులు సనా



తన శర్మ, ఆలయ పూజారులు శంకర్ శర్మ, పార్థివ శర్మ, మురళి శర్మ, వేద మంత్రోచ్ఛారణల మధ్య ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు నిర్వహించారు. అమ్మవారు మొదటి రోజైన గురువారం (శైలిపుత్రి) బాలా త్రిపుర సుందరి దేవిగా ముదురు పసుపు వర్ణంలో భక్తులకు అమ్మవారు దర్శనమిచ్చింది. అనంతరం భక్తులు తీర్థప్రసాదాలు అందజేశారు. నవరాత్రుల సందర్భంగా ఏడుపాయలకు వచ్చే భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.


**అమ్మవారిని పూజించడం ఇక్కడి ప్రజల అదృష్టం మాధవానంద స్వామి**

వనం, నది పాయల మధ్యలో స్వయంభుగా వెలసిన అమ్మవారిని దర్శించుకోవడం ఇక్కడి ప్రజల అదృష్టమని రంగంపేట పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతిస్వామి అన్నారు. నవరాత్రి ఉత్సవాలు ప్రారంభించిన అనంతరం ఆయన భక్తులు ఉద్దేశించి ప్రవచనాలు చేశారు. వనంలో, నీటిలో ప్రతి దానిలో అమ్మవారిని తలుచుకొని పూజిస్తున్నాం.. అలాగే ఇంట్లో ఉన్న కన్న తల్లిని కూడా అదే విధంగా పూజించాలని ఆయన భక్తులకు సూచించారు. కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి,మాజీఎంపీపీ చందనా ప్రశాంత్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు గోవింద్ నాయక్, మాజీ చైర్మన్‌లు బాలాగౌడ్, పార్శ నర్సింలు, నర్సింలు గౌడ్, డిసిసి అధికార ప్రతినిధి శ్రీకాంత్ అప్ప, నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, ఆకుల శ్రీనివాస్, నరేందర్ గౌడ్, సత్యగౌడ్, మాజీ డైరెక్టర్లు అంజిరెడ్డి, మోహన్ రావు, బాగా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి :** సిద్దిపేట జిల్లా కేంద్రంలో మహారేణుక ఎల్లమ్మ దేవి ఆలయంలో శర



న్నవరాత్రోత్సవఉత్సవాలుగురువారంఘనంగా ప్రారంభమైనాయి. శరన్నవ ఉత్సవాల్లో భాగంగా గురువారం రేణుక మూలవిరాట్‌కు పంచామృతాలో అభిషేకం నిర్వహించారు. ఆనంతరం ప్రత్యేకంగా అలంకరించారు. ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు గణపతి పూజ, స్వస్థివాచనం, రుత్విక్‌హరణము, అఖండ దీపారాధన, కలశస్థాపన, గురు, గణపతి మహరేణుక ఏకవీర. మాతంగి వన దుర్గ వటుక బైరవ,పర్శరాముని అంగ దేవతల,మహా త్రిపుర సుందరి బ్రాహ్మణి సప్తమాతృకల మూలమంత్రను స్థానములు నిర్వహించారు.



**ప్రజాపక్షం / సదాశివపేటః** జై భవాని శరణావరాత్రులలో భాగంగా స్థానిక గాంధీ చౌక్ వద్ద జై భవాన యూత్‌వారి ఆద్వర్యంలో జరుపబడు అమ్మవారి ఉత్సవాలలో మొదటి రోజు అమ్మవారు బాలత్రపుర సుందరిగా పూజ లందుకున్నారు. ఇట్టి పూజ క్రామానిక స్థానిక చైర్ పర్సన్ ఆపర్ణ శివరాజ్ పాటిల్ ,మాశెట్టి ప్రకాశం దంపతులు మొదటి పూజ కార్యక్రమాని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక యువ నాయకులు చింత సాయి , పాల్గొని అమ్మవారి తీర్థ ప్రసాదాలను స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జై భవాని యూత్ అద్యక్షులు ఆకుల శివకుమార్, అద్యక్షులు, కోవూరి శంకర్ గౌడ్, కార్యదర్శి కళ్లెం సంగమేశ్వర్ రెడ్డి కార్యకర్తలు ప్రవీణ్ జిరాక్స్ ప్రవీణ్, కనక, అనిల్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, ఆకుల వీరేందర్ ,నాగు, రాచన్న స్వామి కటకం కిరణ కుమార్,లడ్డు,కిట్టు, చింటూ స్వామిపాల్గొన్నారు.

**ప్రజాపంక్ష/శివ్వంపేట:** మండలంలోని పిల్లుట్ల గ్రామ ంలో నిర్వహిస్తున్న దుర్గామాత నవరాత్రుల ఉత్సవాలకు తనవంతు సహకారంగా తన స్వంత



డబ్బులతో ఆలయ కమిటీ మాజీ చైర్మన్,గ్రామానికి చెందిన బాసంపల్లి శ్రీధర్ గౌడ్ తన తండ్రి స్వర్గీయ బాసంపల్లి ముకుందం గౌడ్ జ్ఞాపకార్థం మైక్ సెట్ ను గురువారం భవాని ఉత్సవ కమిటీ సభ్యులకు అందజేశారు. శ్రీధర్ గౌడ్ మాట్లాడుతూ తనకు తోచిన విదంగా తన తండ్రి జ్ఞాపకార్థం చిన్నపాటి సహకారాన్ని అందించడం జరిగినదని ఆయన అన్నారు. నవరాత్రుల ఉత్సవాలకు స్వంత డబ్బులతో మైక్ సెట్ అందించిన శ్రీధర్ గౌడ్ కుటుంబానికి దుర్గామాత ఆశీస్సులు ప్రతినిత్యం ఉండాలని, ఇంతటి సహకారాన్ని అందించిన శ్రీధర్ గౌడ్ ను గ్రామస్తుల తరుపున అభినందిస్తున్నట్లు భవాని ఉత్సవ కమిటీ సభ్యులు అన్నారు.తాజామాజీ సర్పంచ్ పెద్దపులి రవి, భవాని ఉత్సవ కమిటీ అడ్వైసర్ కమ్మరి నరేందర్, గుల్లయ్య గారిసుదర్శన్,కామారంకిషోర్‌రెడ్డి, మస్కురి కుమార్, గాండ్ల మహేష్, కమ్మరి మహేష్,భవాని ఉత్సవ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/వెల్దుర్తి :** మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేం ద్రంలో దసరా శరన్నవరాత్రులుప్రారంభమయ్యాయి. స్థానిక వెంకటేశ్వర ఆలయంలో దుర్గా మాత శరన్నవరాత్రులు ఘనంగా ప్రారంభమయ్యాయి. మొదటి రోజు అమ్మవారు



బాలా త్రిపుర సుందరిగా భక్తులకు దర్శనమిచ్చారు. త్రిపుర సుందరీ దేవి శ్రీ చక్రంలోని త్రిపురాత్రయంలో మొదటి దేవత షోడశ విద్యకు అధిష్టాన దేవత అందుకే ఉపసకులు త్రిపుర సుందరి దేవి అనుగ్రహం కోసం బాలార్చన చేస్తారు. అందుకే ఈరోజు రెండు నుంచి 10 ఏళ్లలోపు బాలికలను అమ్మవారి స్వరూపంగా భావించి కుమారి పూజిస్తారు.

**ప్రజాపక్షం/నిజాంపేట్:** దేవి శరన్నవరాత్రులను పురస్కరించుకొని నిజాంపేట మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో గురువారం కౌండిన్య యూత్ ఆధ్వర్యంలో 20వ వార్షికోత్సవం సందర్భంగా గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం నుండి మండపం వరకు సింగిడి కేరళ బ్యాండ్ చే అమ్మవారి ఊరేగింపు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామంలో కులమతాలకు అతీతంగా అమ్మవారి ఊరేగింపులో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ సంవత్సరం విగ్రహాదాతగా కొండ గారి స్వామి విగ్రహాన్ని అందించడం జరిగిందన్నారు. నవరాత్రులు అమ్మవారికి అంగరంగ వైభవంగా పూజలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి రోజు కుంకుమార్చన, అక్షరాభ్యాసం, అన్నప్రాసన కార్యక్రమాలు 9 రోజులు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దేశెట్టి సిద్ధ రాములు, లింగం గౌడ్, లక్ష్మ గౌడ్, ఎర్ర గౌడ్, శ్రీనివాస్ గౌడ్, స్వామి గౌడ్, వేణు గౌడ్, వెంకటేష్ గౌడ్, కౌండిన్య యూత్ సభ్యులు పాల్గొన్నారు.



# అంగన్వాడీ కేంద్రంలో బతుకమ్మ సంబరాలు

**ప్రజాపక్షం / కొండాపూర్ః** మండల పరిధిలోని గొల్లపల్లి అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడీ టీచర్ అరుణ ఆద్వర్యంలో బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు. అంగన్ వాడి కేంద్రంలో చదువుకుంటున్న చిన్నారులు , చిన్నారుల తల్లులు బతుకమ్మలతో అంగన్వాడి కేంద్రంలో బతుకమ్మ ఆటలతో ,పాటలతో ఆనందోత్సవాలతో అలరించారు. ఈ సందర్బంగా అంగన్వాడి



టీచర్ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ అనేది ప్రతి సంవత్సరము శరత్ ఋతువులో వస్తున్న ఆశ్వీజ మాస శుక్ల పాడ్యమి తిథి నుండి నుండి శుక్ల అష్టమి తిథి వరకు మహిళలు ఆనందోత్సావాల మధ్య జరుపుకునే పండుగని, ప్రాచీన కాలం నుండి ఈ పండుగను జరుపుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ ఆరుణతో పాటు మాజీ ఉపసర్పంచ్ శాంతమ్మ, ఆయా అనిత, విద్యార్థుల తల్లులు, పాల్గొని బతుకమ్మ ఆటలతో ఘనంగా జరుపుకున్నారు.

# యాదాద్రి తరహాలో ఏడుపాయల అభివృద్ధి



**ప్రజాపక్షం/పాపన్నపేట :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వనదుర్గ భవాని క్షేత్రాన్ని యాదాద్రి తరహాలో అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నానని మెదక్ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అన్నారు. గురువారం ఏడుపాయల క్షేత్రంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల లో భాగంగా గోకుల్ షెడ్ లో ప్రతిష్టించిన అమ్మవారిని బాల త్రిపుర సుందరి దేవి అవతారంలో ఉన్న అమ్మవారిని ఆయన దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఏడుపాయల అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేశామన్నారు. అభివృద్ధి విషయంలో శయాశక్తుల ప్రయత్నం చేస్తానన్నారు. స్థానికులకు కానీ, మండల నాయకులకు కానీ చిన్న చిన్న ఇబ్బందులు పెట్టి లేనిపోని పంచాయతీలు పెట్టవద్దని ఆలయ ఈవో చంద్రశేఖర కు ఆయన సూచించారు. వీరి వెంట ప్రభాకర్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, శ్రీకాంత్ అప్ప, శ్రీకాంత్ రెడ్డి, గోవింద్ నాయక్, శివాజీ, నాగరాజ్, ముశేటి కిష్టయ్య, ఇంద్రసేనా రెడ్డి, రాజశేఖర్, భరత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# డిజిటల్ కార్డు సర్వే సరిగా చేయాలి



**ప్రజాపక్షం/మెదక్‌ప్రతినిధి:** అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలను అందించే విధంగా ప్రభుత్వం జారీ చేయనున్న ఫ్యామిలీ డిజిటల్ కార్డు కోసం జరుగుతున్న సర్వే పూర్తి స్థాయిలో నిర్వహిస్తున్నట్లు నోడల్అధికారిమెదక్ ఆర్డీవో రమాదేవి తెలిపారు. గురువారం మెదక్ మున్సిపల్ పరిధిలోఎంపిక చేసిన కుటుంబాలలో 7వ తేదీ వరకు జరిగే డిజిటల్ కార్డు జారీ ప్రక్రియ కి సంబందించిన సర్వే ను గురువారం మున్సిపాలిటీ పరిధిలోని ఆర్డిఓ రమాదేవి పరిశీలించారు. ఈ సందర్బంగా ఆర్డీవో రమాదేవి సర్వే చేస్తున్న అధికారులతో మాట్లాడుతూ, కుటుంబంలో ఉన్న వ్యక్తుల పేరు, జెండర్, పుట్టిన తేదీ, వయసు, కుటుంబ పెద్దతో ఉన్న సంబంధం, ఆధార్ నంబర్, అడ్రస్ తదితర వివరాలన్నీ పక్కాగా... ఏ ఒక్కటి మిస్ కాకుండా నమోదు చేయాలన్నారు. ప్రతిరోజు కనీసం 50 కుటుంబాలలో సర్వే అయ్యేలా చూడాలన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకి నిర్ణీత గడువులోగా సర్వే పూర్తి కావాలన్నారు. సర్వే చేస్తున్న బృందాల వారికి తగు సూచనలను ఇచ్చారు. ఈ కార్యక్రమం లో సంబంధిత తహసీల్దార్ లు తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తల కుటుంబాలకు అండ

**ప్రజాపక్షం/సంగెం:** కార్యకర్తల కుటుంబాలకు ఎల్లపుడు అండగా ఉంటూ వారిని ఆదుకుంటామని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. గురువారం నియోజకవర్గంలోని సంగెం మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకుడు కోడూరు సదయ్య తండ్రి కోడూరు మల్లయ్య కొద్ది రోజుల క్రితం మృతిచెందారు. గురువారం మల్ల కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మా రెడ్డి పరామర్శించారు. అనంతరం వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. కార్యకర్తల కుటుంబాలకు ఎల్లపుడు అండగా ఉంటామన్నారు. గ్రామంలో ఇటీవల మృతిచెందిన బిట్ల రాజేశ్వర్ కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

